www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 128 | గురువారం | 06, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## ఎమ్మెల్సీ "ఛాంపియన్ ట్రోఫీ" బీజేపీదే

- ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు గుణపాఠమిది
- హిందూ సమాజమంతా కాంగ్రెస్ కు ఇచ్చిన "రంజాన్" గిఫ్ట్ ఈ తీర్పు
- బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్
- నోట్లు పంచినోళ్ల గూగుల్ పే లెక్కలన్నీ తీస్తాం.... ఎవరినీ వదిలిపెట్టబోం
- దమ్ముంటే తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించండి
- ఇకపై ఏ ఎన్నికలు జరిగినా గెలుపు బీజేపీదేలి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుతో అంబురాన్నింటిన సంబురాలు
- కార్యకర్తలతో కలిసి సంబురాలు చేసుకున్న సంజయ్

**కరీంనగర్, మార్చి 05(వార్త వేదిక సూర్య):**
తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల "ఛాంపియన్ ట్రోఫీ"లో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోని బీజేపీ టీమ్ విజయం సాధించిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.
ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమన్నారు. ముస్లింలంతా ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తే హిందూ సమాజమంతా కాంగ్రెస్‌ను ఓడించి ఆ పార్టీకి "రంజాన్" గిఫ్ట్ ఇచ్చారని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్ చెప్పిన బండి సంజయ్ బీజేపీకి అండగా నిలిచిన ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు తెలిపారు. డబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. నోట్లు పంచిన వారిని వదిలిపెట్టబోమని, గూగుల్ పే వివరాల లెక్కలు తీస్తున్నామని తెలిపారు.
కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల మిగతా 2లో..

# కెసిఆర్ కృషి ఫలితం..
# సీతారామా ప్రాజెక్టు

- నెర్రెలు బాసిన సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు..
- నాడు సీతారామ ప్రాజెక్టును వ్యతిరేకించిన కాంగ్రెస్
- నాడు అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు..
- నేడు గోదావరి జలాల వద్ద ఫోటోలకు ఫోజులిస్తున్న కాంగ్రెస్ మంత్రులు, నాయకులు
- తిట్టడం తప్ప.. కట్టడం రాని కాంగ్రెస్ కు, కెసిఆర్ గొప్పతనం ఇప్పటికైనా అర్థం కావాలి
- ఈ ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు నీరు రాదు అన్నోళ్ళు, ఏం సమాధానం చెబుతారు?
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, మార్చి 05(వార్త వేదిక సూర్య):**
కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగానితనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరువు వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రోజుకు పదివేల క్యూసెక్కుల కృష్ణ జలాలను ఆంధ్ర తరలించుకుపోతున్న పరిస్థితి. ఈ తరుణంలో రైతులను ఆదుకునేందుకు ఏకైక మార్గం గోదావరి జలాలను ఒడిసి పట్టి, ఎత్తిపోయడం.
దీన్ని ముందే అంచనా వేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. కేంద్రం కొర్రీలను, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛేదించి వడివడిగా (90%)శాతం పనులు పూర్తి చేశారు. ఇదే కాంగ్రెస్ నేతలు నాడు సీతారామ ప్రాజెక్టే వృధా అన్నరు. అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేయించారు.
కానీ కెసిఆర్ పట్టుబట్టి న్యాయపరమైన చిక్కులు తొలగించి, అత్యంత క్లిష్టమైన అటవీబిపర్యావరణ అనుమతులు సాధించి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయించారు. ఆ ఫలితమే నేడు కరువు కోరల్లో చిక్కుకున్న ఖమ్మం జిల్లా రైతులకు వరంగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి సిద్ధంగా ఉంచిన సీతారామ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోస్తూ అక్కడ ఫోటోలకు మంత్రులు, నాయకులు ఫోజులు ఇస్తున్నారంటే అందుకు కేసిఆర్ ఏ కారణం. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల సాగు, తాగునీటి కష్టాలకు సీతారామ ఒక శాశ్వత పరిష్కార మార్గం. ప్రత్యక్షంగా ఆరు లక్షల ఎనబై వేల ఎకరాలకు, పరోక్షంగా పది లక్షల ఎకరాలకు సీతారామ ద్వారా గోదావరి జలాలు, సీతారామా ద్వారా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని నాడు ప్రతిపక్షంలో ఉండి ఇదే కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. 2023 డిసెంబర్-7న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరింది. అదికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మీద విషం చిమ్మారు. వృధా ప్రాజెక్టు అన్నారు. ఒక్క ఎకరాకు నీళు ఇవ్వలేదన్నారు. డిపిఆర్ లేదన్నారు. ఒకే ఒక్కసారి మంత్రులు బృందం పర్యటించి, 2024 ఆగస్టు-15వ తేదీన మూడు పంపు హౌసులను ఏకకాలం స్విచ్ ఆన్ చేసి ప్రాజెక్టును ప్రారంభించారు. కేసీఆర్ మొక్కనోని దీక్షముందు కాంగ్రెస్ నేతల ఆరోపణలు పటాపంచలు అయిపోయారు. బీఆరెఎస్ ప్రభుత్వ కష్టం, నేడు సగౌరవంగా రైతుల ముంగిట నిలబడింది. 60 ఏండ్ల కాంగ్రెస్, టిడిపి పాలనకు, పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనకు తేడాను సుస్పష్టం చేసింది. అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే పదిలక్షల ఎకరాలకు నీళ్లించే ప్రాజెక్టును ప్రారంభించారంటే... దాని వెనుక బి ఆర్ ఎస్ ప్రభుత్వ కృషి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. ఓట్లు, సీట్లు, అధికారం శాశ్వతం కాదని, మనం చేసిన అబివృద్ధే శాశ్వతమని నమ్మే నాయకుడు కేసీఆర్. అలా నమ్మి నిర్మించినవే కాళేశ్వరం, సీతరామా ఎత్తిపోతల ప్రాజెక్టులు. ఈ తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు రైతాంగానికి జీవనాడులై బాసిల్లుతాయి. కేసీఆర్ కృషి దశదిశలా చాటుతాయి.

## ఈ విజయం చిరస్మరణీయం!

- మా బాధ్యతను మరింత పెంచింది
- రాష్ట్రంలో ప్రత్యామ్నాయశక్తిగా ఎదిగాం
- కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి 05(వార్త వేదిక సూర్య):**



తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ రెండింటిని కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని, ప్రజాదరణను మరోసారి స్పష్టంగా చాటింది. ఈ విజయాన్ని అందించిన తెలంగాణ మేధావులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులందరికీ, ఈ విజయం కోసం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.
ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్-మెదక్ పట్టభద్రుల నియోజక వర్గం నుంచి బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించడం, ఇదే నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గెలవడం గర్వకారణం. ఈ విజయాన్ని సాధించేందుకు పాటుపడిన మేధావులకు, పట్టభద్రులకు, పార్టీ కార్యకర్తలందరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మిగతా 2లో..

# హస్తినలో వెల్లివిరిసిన తెలంగాణ సంస్కృతి శోభ

- రాష్ట్రపతి భవన్‌లో "వివిధతా కా అమృత్ మహెూత్సవ్"
- హాజరైన రాష్ట్ర గవర్నర్, ఉప ముఖ్య మంత్రి

**న్యూఢిల్లీ, మార్చి 05(వార్త వేదిక సూర్య):**
హస్తినలో తెలంగాణ రాష్ట్ర సంస్కృతి వైభవం వెల్లివెరిసింది. రాష్ట్రపతి భవన్‌లోని అమృత్ ఉద్యాన్‌లో బుధవారం "వివిధతా కా అమృత్ ఉత్సవ్" ప్రారంభమైది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ముఖ్య అతిథిగా హాజరుకాగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ప్రధాన కార్యక్రమానికి ముందు రాష్ట్రపతి అన్ని రాష్ట్రాల స్టాళ్ళను సందర్శించారు. తెలంగాణ పెవిలియన్ దగ్గరకు విచ్చేసిన రాష్ట్రపతిని గవర్నర్, ఉప ముఖ్యమంత్రి సాదరంగా ఆహ్వానించి తెలంగాణ చేనేత కళా కారుల పనితనాన్ని, చేతివృత్తుల ప్రాముఖ్యతను స్వయంగా వారికి వివరించారు. అగ్గి పెట్టెలో పట్టే విధంగా చేతితో చీర నేసిన సిరిసిల్ల నేతకారుల పనితీరును మిగతా 2లో..






## రేవంత్ రెడ్డి సీఎం కుర్చీకి పునాది వేసిందే నేనే..

- తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,మార్చి 05(వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీకి పునాది వేసింది తానే అని మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మిగతా 2లో..

## నల్లగొండలో గ్లూకోమా పైలెట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి05(వార్త వేదిక సూర్య):**
రాబోయే రెండు మాసాలలో నల్గొండ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మోడల్ పిహెచ్‌సిలుగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు .రాష్ట్రంలోనే ప్రభుత్వ వైద్యశాలలో మొదటిసారిగా ఏర్పాటుచేసిన గ్లాకోమా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. గ్లూకోమా వల్ల వచ్చే కంటి వ్యాధుల నిర్ధారణకు సంబంధించి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో గ్లూకోమా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ,దీని ద్వారా 40 సంవత్సరాలు పైబడిన వారందరూ మిగతా 2లో..



నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఆర్థిక సాయం అందజేత

**వలిగొండ మార్చి 5 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బోగారం వెంకటయ్య మంగళవారం టిప్పర్ ఢీకొని మృతి చెందగా బుధవారం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎన్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి మృతదేహం పై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోగారం దాసు, సుధాకర్, మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, జక్కుల రోశయ్య, బుర్ర మల్లేశం, ఎండి దస్తగిరి, ఆవుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**మోత్కూరు మార్చి 05 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీ సమీపంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుని వివరాలు ఇలా ఉన్నాయి.మోత్కూరు పట్టణానికి చెందిన బీసు రామ లింగస్వామి (55) గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం నాడు స్థానిక సుందరయ్య కాలనీ ఓ చెట్టు ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు స్థానిక సహాయంతో మృతదేహాన్ని క్రిందికి దించారు మృతునికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు.పోలీసుల ప్రాధమిక విచారణలో మృతుడు గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతిని భార్య సుజాత ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలను అప్పగించాలి

**సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**

**నాంపల్లి మార్చ్5 న్యూస్( వార్త వేదిక సూర్యా):**
గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1999వ సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం మండలంలోని గట్ల మల్లేపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 6, 7లో



నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి 82 మందికి పట్టాలను పంపిణీ చేసింది. కానీ అక్కడ మౌలిక వసతులు కల్పించక పోవడంతో లబ్ధిదారులు నివాసాలు ఏర్పాటు చేసుకోలేకపోవడం వలన గ్రామంలోని కొంతమంది ఆ భూమిని కబ్జా చేశారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చిన భూమిని పరిశీలించి ,లబ్ధిదారులతో సమావేశమై సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి గారు మాట్లాడుతూ. గత కొన్ని సంవత్సరాలుగా లబ్ధిదారుల పక్షాన సిపిఎం పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తుందని, కానీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని . పేదల పక్షాన రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టనున్నట్లు ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము లక్ష్మయ్య గడ్డం గురుమూర్తి, జడ వెంకటయ్య ఇరిగి శీను అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఇంటర్ విద్యార్థులకు పరీక్ష పాడ్స్ పంపిణీ

**నాంపల్లి మార్చి 05 న్యూస్:(వార్త వేదిక సూర్యా):**
నాంపల్లి మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు AISF ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా



సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అన్నపాక అనిల్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు...

# ఈ విజయం చిరస్మరణీయం!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా.. మేధావులు మొదలుకుని అన్ని వర్గాలు, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారు. తెలం గాణలో బీజేపీ ఓ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిందనడానికి ఈ విజయం ఒక నిదర్శనం. రాష్ట్రంలో అధికారపార్టీ, ప్రతిపక్ష పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా, తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు చోట్ల బీజేపీ గెలవడం, మరోచోట ఉపాధ్యాయ సంఘం విజయం సాధించడం.. ప్రభుత్వం పట్ల పెరుగుతున్న అసహనానికి, బీజేపీ పట్ల పెరుగుతున్న ఆదరణకు ఓ ఉదాహరణ అని అన్నారు.

ఉపాధ్యాయులు మల్క కొమురయ్యని గెలిపిస్తే, పట్టభద్రులు చిన్నమైల్ అంజిరెడ్డిని విజయతీరాలకు చేర్చారు. కాంగ్రెస్ సిట్టింగ్ సీటులో విజయం సాధించడం మా బాధ్యతను మరింత పెంచింది. ఈ బాధ్యతను నెరవేర్చేందుకు రాజీలేని పోరాటం చేస్తాం. ఈ విజయంలో మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరోసారి మనస్ఫూర్తిగాకృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# రేవంత్ రెడ్డి సీఎం కుర్చీకి పునాది వేసిందే నేనే..

(మొదటి పేజీ తరువాయి)

మూటగట్టుకుంది. ఇందుకు కారణం రేవంత్ రెడ్డినే అని ఆరోపించారు. రేవంత్ విధానాల వల్ల ప్రజలు విసిగిపోతున్నారని మల్లన్న పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి పరోక్షంగా బీజేపీ పార్టీకి సపోర్ట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఖతం చేస్తున్నాడు. రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు, రేవంత్ రెడ్డి సిట్టింగ్ మల్కాజ్‌గిరి రెండు సీట్లల్లో కావాలని కాంగ్రెస్ పార్టీని ఓడించాడు. ఒక వేళ రేవంత్ రెడ్డి బలంగా ప్రచారం చేసి ఉంటే.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రాక పోయేది అని పేర్కొన్నారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకొచ్చిందో రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.

ఇటీవల జరిగిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఓటమికి రేవంత్ రెడ్డినే కారణమని ఎమ్మెల్సీ మల్లన్న ఆరోపించారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందన్నారు. ఒక పని చేస్తే తరతరాలు మన పేరు గుర్తుండాలి.. రేవంత్ రెడ్డి పని చేస్తే తోటి మంత్రులే ఆయన పేరు మర్చిపోతున్నారు అని తీన్మార్ మల్లన్న విమర్శించారు. రేవంత్ రెడ్డి విలన్ కాబట్టే విలన్ అని అంటున్నారు అని మల్లన్న చెప్పారు. నువ్వు చేసిన కులగణన సర్వే తప్పు అని నేను నిరూపిస్తా, చర్చకు సిద్ధమా..? అని రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న సవాల్ విసిరారు.

# నల్లగొండలో గ్లూకోమా పైలెట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వారి కంటిచూపుకు సంబంధించిన గ్లూకోమా పరిస్థితులను తెలుసుకోవడమే కాకుండా, గ్లూకోమా ఉన్నట్టు గుర్తించినట్లయితే కంటి చూపు పోయే ప్రమాదం నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్య ఇస్తున్నదని, ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలతో ఒక ప్రాథమిక వైద్య కేంద్రాన్ని మోడల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు .ఇందులో సాధారణ ప్రసవాలతో పాటు, చిన్న చిన్న ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జిల్లాలో వేసవిలో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్టు మంత్రి తెలిపారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత అన్ని పాఠశాలు, హాస్టళ్లలో మరమ్మతులు చేపడతామని తెలిపారు. కనగల్ నుండి నాగార్జునసాగర్ సాగర్ హైవే కలిపే విధంగా 15 కోట్లతో రోడ్డుకు టెండర్లు పిలవడం జరిగిందని వెల్లడించారు. అలాగే కనగల్ మండలానికి 60 కోట్లతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కనగల్, తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలలు మంజూరయ్యాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి అద్దె భవనాలలోనైనా వీటిని నిర్వహించదానికి చర్యలు తీసుకోవాలని, వీటికి పక్క భవనాలు సైతం నిర్మిస్తామన్నారు.నల్గొండ నియోజకవర్గంలో బ్రాహ్మణ వెల్లేముల ద్వారా అన్ని చెరువులకు నీరు ఇవ్వడం జరిగిందని, ఎస్ఎల్ బీసీ సంఘటన దురదృష్టకరమని, అయితే త్వరలోనే ఎస్ఎల్ బి సి టన్నెల్ పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కనగల్ పిహెచ్‌సిలో గ్లూకోమా కేంద్రంతో పాటు, అధునాతన ఆటో క్లేవ్స్, డిజిటల్ వేవ్ మిషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని ఏర్పాటు చేసేందుకు సహకరించిన ఆర్ అండ్ బి శాఖ మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గ్లూకోమా మిషన్ ద్వారా కంటికి సంబంధించిన సమస్యలను గుర్తించవచ్చని, గ్లూకోమాకు మందు లేదని, ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా సమస్యను పరిష్కరించు కోవచ్చని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మోడల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్ద నున్నట్టు ఆమె వెల్లడించారు. పేదవారు ప్రభుత్వ ఆసు పత్రులకు వచ్చి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ సుపర్ణ మహేంద్ర తదితరులు మాట్లాడారు.డిప్యూటీ డిఎంహెచ్వోలు వేణుగోపాల్ రెడ్డి ,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, టి జి ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,డిఎస్పి శివశంకర్ రెడ్డి, కనగల్ పి హెచ్ సి వైద్య అధికారి రామకృష్ణ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ "ఛాంపియన్ ట్రోఫీ" బీజేపీదే

**మొదటి పేజీ తరువాయి..**

రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ "విక్టరీ" గుర్తును చూపిస్తూ సంబురాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ ఏమన్నారంటే....బీజేపీ విజయానికి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలందరికీ హ్యాట్సాఫ్. టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించిన ఓటర్లకు శిరస్సు వంచి వందనాలు చెబుతున్నా. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది నాలుగో విజయం. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతోపాటు నిన్న టీచర్స్ ఎమ్మెల్సీ, ఇయాళ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటు సాధించాం.

నరేంద్రమోదీ నీతి, నిజాయితీ పాలనను, తెలంగాణకు కేంద్రం కేటాయించిన నిధులను గుర్తించడంతోపాటు కార్యకర్తలు చేసిన పోరాటాలును గుర్తు చేసుకుని అద్భుతమైన విజయాన్ని అందించినందుకు చాలా సంతోషంగా ఉంది. మా కార్యకర్తలు టీచర్లు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన చేసిన పోరాటాలను గుర్తు చేశాం. లాఠీదెబ్బలను, జైలుకు వెళ్లిన సంఘటలను గుర్తు చేసినం. మోదీ ప్రభుత్వం ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను రాయితీ ఇవ్వడంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. అవన్నీ గుర్తు చేసినం. మా పక్షాన నిలబడ్డందుకు అనందంగా ఉంది.

మొన్న ఛాంపియన్ ట్రోఫీలో ఇండియా గెలిచింది. ఆరోజు, ఈరోజు అదే చెప్పిన. మాది ఇండియా టీం. విజయం సాధించి తీరుతామని చెప్పినం. వాళ్లు డబ్బు సంచులు పంచారు. మేం ఓటర్లను నమ్ముకున్నాం. నోట్ల సంచులు ఓడిపోయాయి. ఓటర్లే గెలిచారు. ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ గెలుస్తుందని పదేపదే దుష్ప్రచారం చేసిన రాహుల్ గాంధీకి నేను సవాల్ విసురుతున్నా... ఈవీఎంల ద్వారా మాత్రమే కాదు... ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్వహించిన బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బీజేపీయే గెలిచింది. దీనికేం సమాధానం చెబుతారు.

బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేసినా, డబ్బు సంచులను పంచినా ఓటుకు రూ.5 వేల చొప్పున పంచినా వారి కుట్రలు ఫలించలేదు. మేం నయాపైసా ఖర్చు చేయలేదు. మా కార్యకర్తలే ఇంటింటికీ తిరిగారు. వారి కష్టం, మోదీ పాలన, అమ్మవారి దయవల్లే ఈరోజే మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చెంప చెళ్లుమన్పించారు.

వాస్తవానికి బీఎస్పీ అభ్యర్థి 2వ స్థానానికి వస్తారని భావించాం. ఎప్పుడైతే బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు మద్దతిచ్చి, పైసలిచ్చిందో... అవన్నీ గమనించిన ప్రజలు ఆ అభ్యర్థిని 3వ స్థానానికి పరిమితం చేశారు.

మార్పు కోరుతున్న ప్రజలకు బీజేపీ దిక్సూచిలా కన్పించింది. ఇకపై ఏ ఎన్నికలు జరిగినా విజయపరంపర బీజేపీదే. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ గెలుపు బీజేపీదే. ఎందుకంటే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమే. సొమ్ము కేంద్రానిదైతే.. సోకు రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటోంది.

ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధమైనరు. మా పోరాటాలు, జైళ్లు, తిన్న లాఠీదెబ్బలను గుర్తు చేసుకున్నరు. మా కార్యకర్తల తలలు పగిలి రక్తం చిందించిన సంఘటనలను, త్యాగాలను గుర్తు చేసుకుని ఓటరు మహాశయులు ఓటేసి ఆశీర్వదించారు.

వారి నమ్మకాన్ని నిలబెడతాం. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ యుద్ధం చేసేందుకు సిద్ధమవుతున్నం. ఇకనైనా కాంగ్రెస్ దిగిరావాలి. రాష్ట్రంలోని 42 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్లు రాష్ట్ర ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ తీర్పు ఇచ్చారు.

వెంటనే 6 గ్యారంటీలను అమలు చేయాలి. అట్లాగే 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. ఇచ్చిన మాట మేరకు రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలి. అట్లాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీని అమలు చేయాలి. 5 పెండింగ్ డీఏలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్, జీపీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. వీరితోపాటు రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి.

డబ్బుల పంపిణీపై అడిగిన ప్రశ్నకు....

బీజేపీ ఎక్కడైనా పైసలు పంచిందా.. మీరే చెప్పండి. కొందరు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా విచ్చలవిడిగా డబ్బులు పంచారు. ఓటుకు రూ.5 వేల దాకా యూపీఐ ద్వారా పంపిణీ చేశారు. అవన్నీ బయటకు తీస్తాం. అడ్డగోలుగా సంపాదించిన సొమ్మును పంచి ఎన్నికల్లో అడ్డదారుల్లో గెలుద్దామనుకున్నరు.ఎవరినీ వదిలిపెట్టబోం. రాజకీయాలను కలుషితం చేసే వాళ్లను వదిలిపెట్టబోం. నిజాయితీగా కష్టపడే కార్యకర్తల పోరాటాలను, త్యాగాలకు విలువ లేకుండా చేస్తామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు.

తెలంగాణ ఆదాయంలో హైదరాబాద్ వాటా అధికం. కానీ వెనుకబడ్డ ఆదిలాబాద్ లో నిధులు ఎక్కువ ఖర్చు చేస్తోంది. దీనినేమంటారు? అట్లాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బీసీ సమాజం, హిందూ సమాజం ఓట్లేసి గెలిపించింది. ఒక వర్గానికి కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ పార్టీ యావత్ హిందూ సమాజం ఈ తీర్పు ద్వారా "రంజాన్" గిఫ్ట్ ఇచ్చింది. పండుగ చేసుకోమని చెప్పింది.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని, బండి సంజయ్‌ను ఓడించేందుకు ముస్లిం సంఘాలన్నీ ఏకమై 'బండి సంజయ్‌కు గుణపాఠం చెబుదాం. అందరూ ఏకమై బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు ఓటేయాలని పిలుపినిచ్చింది. చివరకు ఏమైంది? వాళ్లంతా ఒకటైతే... హిందూ సమాజం కూడా ఏకమై బీజేపీ పక్షాన నిలిచింది. ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్ విసురుతున్నా... ప్రజలంతా కాంగ్రెస్ పక్షాన ఉన్నారని భావిస్తే... తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. దమ్ముంటే వెంటనే ఎన్నికలు జరపాలి. బీజేపీ దమ్మేందో చూపిస్తాం.

# హస్తినలో వెల్లివిరిసిన తెలంగాణ సంస్కృతి శోభ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి ప్రముఖంగా ప్రశంసించి, నేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపముఖ్యమంత్రి స్టాళ్ళన్నింటినీ కలియతిరిగి వాటి నిర్వాహకులతో ముచ్చటించారు. ప్రధాన కార్యక్రమం అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రదర్శించిన "గుస్సాడి" నృత్యం చూప రులను ఆకట్టుకుంటుంది. నేటి ఉత్సవ ప్రారంభ కార్యక్రమానికి అన్ని దక్షిణాది రాష్ట్రాల గవర్నర్లు, సంబంధిత మంత్రులు హాజరయ్యారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ చేపట్టిన "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్"లో భాగంగా గత సంవత్సరం నుండి భారత రాష్ట్రపతి కార్యాలయ ఆధ్వర్యంలో ఈ వివిధతకా అమృత్ ఉత్సవాలు జరుపుతున్నారు. భారతదేశంలోని సాంస్కృతిక, భాషా, సంప్రదాయ వైవిధ్యాన్ని పురస్కరించుకుంటూ "భిన్నత్వం లో ఏకత్వం" అనే స్ఫూర్తిని చాటి చెప్పటమే ఈ కార్యక్రమ లక్ష్యం. ఈ ఉత్సవాలలో అన్ని దక్షిణ భారత భారత రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. అందరికీ ఉచితంగా ప్రవేశ సదుపాయం కల్పించారు. ఈ నెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం సైతం పెవిలియన్ ఏర్పాటు చేసింది. ఈ పెవిలియన్ లో రాష్ట్రానికి చెందిన పద్మశ్రీ పురస్కార గ్రహీతలు గజం అంజయ్య, గజం గోవర్ధన్ లతో సహా



20 మంది వివిధ ప్రాంతాల ప్రముఖ చేనేత కార్మికులు, 20 మంది హస్తకళా నిపుణులచే స్టాళ్ళు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ముగ్గురు హస్తకళా నిపుణులు స్వయంగా ఆయా వస్తువుల తయారీ పద్ధతిని అతిధులకు చూపించనున్నారు. అదే విధంగా అతిథులకు నోరురించే విధంగా తెలంగాణ రుచులతో కూడిన ఫుడ్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా అతిథులను అలంరించడానికి రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ కళా రూపాలైన ఒగ్గు డోలు,పేరిణి, గుస్సాడీ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.




వార్త వేదిక సూర్య
www.vaarthavedhikasurya.com
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

# బకాయిలు చెల్లించకుండా విద్యుత్తు వాడుకుంటే కఠిన చర్యలు

**ఎల్ బి నగర్, మార్చి05(వార్త వేదిక సూర్య):** విద్యుత్ బిల్లులు పెండింగ్ ఉన్న వినియోగదారులు తొలగించిన తమ సర్వీసులను బకాయిలు చెల్లించకుండా స్వయంగా పునరుద్ధరించుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టి ఎస్ సి పి డి సి ఎల్ జనరల్ మేనేజర్ పి. అంజయ్య, సూపరింటెండింగ్ ఇంజనీర్ సి. మాధవ రెడ్డి హెచ్చరించారు. వినియోగదారులందరూ గ్రహించి వారి యొక్క విద్యుత్ బకాయిలను సకాలంలో చెల్లించి విద్యుత్ సంస్థకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. పెండింగ్ విద్యుత్ బకాయిలు వసూళ్లలో భాగంగా బుధవారం సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని కొత్తపేట సెక్షన్లో బిల్ స్టాప్ సర్వీస్ లను వారు తనిఖీ చేసారు. అందులో భాగంగా ఒక సర్వీస్ విద్యుత్తును వాడుకోవడం జరుగుతుంది వెంటనే అసర్వీసు బేసిక్ బిల్లు చేసి రూ.75 వేలు వినియోగదారుని చేత కట్టించారు. బకాయిలు ఉన్న సర్వీస్ కనెక్షన్ లను నిలిపి వేశామని యజమానులు బకాయిలు మొత్తాన్ని చెల్లించి తమ సర్వీస్ ను పుననరుద్ధరించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ కే. కే. రామకృష్ణ, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఆర్. రమణరెడ్డి, అకౌంట్ ఆఫీసర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ సిబ్బంది పాల్గొన్నారు.






## ఎన్నికల్లో అలుపెరుగకుండా శ్రమించిన నాయకులు, కార్యకర్తలందరికీ అభినందనలు

**తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియూటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి)**

**సికింద్రాబాద్,మార్చి05(వార్త వేదిక సూర్య):** నల్గొండ - ఖమ్మం - వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుపెరుగకుండా శ్రమించిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులకు రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయనా మాట్లాడుతూ...ఎన్నికల్లో గెలుపోటములు సహజం. సంఘం పనిలో ఎన్నికలు ఒక భాగం మాత్రమే. సంఘ నిర్మాణంపైన దృష్టి కేంద్రీకరించాలి. ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి మన సంఘ కార్యకలాపాలు కొనసాగించాలాని పేర్కొన్నారు



## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పనులు సాధ్యం

**సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్**

**సికింద్రాబాద్, మార్చి05(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి పనులు సాధ్యమని సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్. బుధవారం పంజాగుట్ట ఆఫీసర్స్ క్వార్టర్స్ లోని



రూ: 50 లక్షల రూపాయలతో బిఎస్ మక్త లోని రూ:14 లక్షల రూపాయలతోని నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ మెంబర్ నాగరాజు, టోఫెల్, శ్రీనివాస్, సరిత, నందు, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామికి ఆహ్వానం

**ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మొయినాబాద్ మండల మాల సంఘం అధ్యక్షులు మాల స్వామి**

**మొయినాబాద్ మార్చ్ 05 (వార్తా వేదిక సూర్య):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధి హిమయత్ నగర్ గ్రామానికి చెందిన మాల స్వామి ఆయన నూతనంగా చిలుకూరు రెవెన్యూ పరిధిలో ఏర్పాటుచేసిన ఎంఎస్-



ఎస్ గార్డెన్ ఫంక్షనల్ ప్రారంభోత్సవం మార్చి 9 న జరుగు కార్యక్రమానికి రావాలని మర్యాదపూర్వకంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మండల అధ్యక్షుడు మాల స్వామి, సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్, అలిండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల భాస్కర్ తదితరులు అందజేశారు.



## ఘనంగా ధ్వజారోహణం

**భూదాన్ పోచంపల్లి,మార్చి5(వార్తా వేదిక సూర్య):** మండలంలోని కనుముకుల గ్రామంలో పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గరుడ ఛాయాదివాసం, హవనం, ధ్వజారోహణం , బేరి పూజ, దేవత ఆహ్వానం , హోమం,బలిహరణం , మహా నివేదనం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి . కోట సత్తిరెడ్డి - అమృత దంపతులచే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మాజీ జెడ్పీటిసి కోట పుష్పలత మల్లారెడ్డి , మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి , కోట అభిలాష్ రెడ్డి శ్రీజ రెడ్డి, కోట సత్తిరెడ్డి , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహాసభలను విజయవంతం చేయండి

**ఆత్మకూర్ యమ్ మార్చ్ 6 (వార్త వేదిక సూర్య):** ఈనెల తొమ్మిదో తేదీన నాంపల్లి లో జరిగే పద్మశాలి మహాసభలను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు కోరారు. ఆత్మకూరు మండలం లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ చేనేత సమస్యల మీద ప్రభుత్వం నుండి



అందవలసిన పథకాల గురించి వివరించారు. మండలం నుండి ప్రతి ఇంటి నుండి మహాసభకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్ ,జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం, రచ్చ గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు నోముల యాదగిరి ,మండల ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఉదయ్ కుమార్ ,ఎలగందుల శ్రీనివాస్ రచ్చ బిక్షపతి ,పెంట శంకరయ్య, గర్దాస్ లింగయ్య దేవదాసు ,కృష్ణమూర్తి, దయానందం, రమేష్ ,బొజ్జ వెంకటేష్ ,శ్రీనివాస్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



### హలో పద్మశాలి ఛలో హైదరాబాద్

## పోస్టర్ ఆవిష్కరణ

**గట్టుప్పల, మార్చి05(వార్త వేదిక సూర్య):** ఈ నెల 9న హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించబోయే 17వ అఖిలభారత పద్మశాలి మహాసభను 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం మహాసభలను విజయవంతం చేయాలని గట్టుప్పలలో పద్మశాలీ సంఘం నాయకులు బుధవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు.

పద్మశాలీ సంఘం అధ్యక్షుడు నామని జగన్నాథం మాట్లాడుతూ పద్మశాలీ కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని పద్మశాలీ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు నామని జగన్నాథం, యువజన సంఘం అధ్యక్షులు పున్న కిషోర్, ఉపాధ్యక్షులు తిరందాసు రాములు, నామని బుచ్చయ్య, చెరుపల్లి సత్తయ్య, చిలుకూరి అంజయ్య ,అందే రాము, నామని స్వామి, మసనం అంజయ్య , చెరుపల్లి మల్లయ్య, పాల్గొన్నారు.



## 9న జరిగే పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలి

**-చిక్కా వెంకటేశం**

**మోత్కూరు, మార్చి05 (వార్త వేదిక సూర్య):** పద్మశాలిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఈ నెల 9న హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన గ్రౌండ్ లో తలపెట్టిన 17వ, అఖిల భారత పద్మశాలి మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కా వెంకటేశ్వర్లు తెలిపారు బుధవారం నాడు ఈ మేరకు ఇందుకు సంభందించిన వాల్ పోస్టర్లకు స్థానిక నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరౌతారని , పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రా అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీ నర్సయ్య పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్నాధం., నాయకులు వారాల రాకేష్, జిల్లారవి కనకసేన, పసునూరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.














# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు

## - ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 05(వార్త వేదిక):** మహిళాలు అన్ని రంగాలలో ముందు ఉన్నారని అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆటల పోటీలను కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళా క్రీడోత్సవాలను ప్రారంభించి మహిళలు అన్ని రంగాలతో పాటు క్రీడలలో కూడా పాల్గొని మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వము, మనసు ఏకగ్రత కలిగి ఉండాలని అదేవిదంగా అన్నీ రంగాలలో ముందుండాలన్నారు. జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల పని ఒత్తిడి తగ్గించుకోవచ్చని అందరూ కూడా క్రీడలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళాలని కోరారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ గంగాధర్ (లోకల్ బాడీ) మాట్లాడుతూ మహిళలు ఉద్యోగ బాధ్యతలతో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని మహిళాలు క్రీడలలో కూడా ముందుండాలని కోరారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కె. ధనంజనేయులు మాట్లాడుతూ మహిళలు క్రీడా స్ఫూర్తి తో మానసికంగా, శరీరకంగా ఎదిగి మన జీవితంలో ఎన్నో రకాల సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. ఇందులో బాగంగా క్రీడలు బుదవారం, గురువారం శుక్రవారం వరకు జిల్లా కల్లెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో టెన్నికయిట్, షటిల్, చెస్, క్యారమ్స్, స్కిప్పింగ్, లెమన్ అండ్ స్పూన్, స్పీడ్ వాక్, రన్నింగ్, మ్యూజికల్ బాల్, గ్లాస్



పిరమిడ్, సింగింగ్ & మ్యూజికల్ చైర్ మొదలగు క్రీడలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సిఈఓ. శోభారాణి, యదాద్రి లక్ష్మి నర్సింహా స్వామి దేవాదాయశాఖ ఈఓ. భాస్కర్ రావు, స్టేట్ ట్రెజరీ %డ% జేఏసీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, స్టేట్ గేజిటెడ్ అఫ్ఫిసర్స్ అసొసెషన్ ప్రెసిడెంట్ జగన్, ఎస్జీఎఫ్ సెక్రటరీ దశరథ రెడ్డి, వివిద పాటశాలల పీడి లు మరియు పిఈటి లు అదేవిదంగా అన్ని రకాల ప్రభుత్వ శాఖలకు సంభందించిన సుమారు 500 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ క్రీడలలో



పాల్గొనాలని ఆసక్తి గల మహిళ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కె. ధనంజనేయులు కోరారు.

# రామన్నపేట మండల ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర జయప్రదం చేయండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**రామన్నపేట, మార్చి 05(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంకై సిపిఎం ఆధ్వర్యంలో మార్చి 23 నుండి 28 వరకు మండల వ్యాప్తంగా జరిగే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ పిలుపునిచ్చారు. పాదయాత్ర జయప్రదంకై స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని హాజరై మాట్లాడుతూ మండలంలో దశాబ్దాల కాలంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో 24 గ్రామాలు, ఆరు రోజులు, 135 కిలోమీటర్లు పాదయాత్ర చేసి సమస్యల్ని అధ్య యనం చేయడం జరుగుతుందన్నారు. రామన్నపేట నియోజకవర్గం పునరుద్ధరించాలని, ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలుగా మార్చి నూతన భవనం నిర్మించాలని, ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేయాలని, ధర్మారెడ్డి పిల్లాయిపల్లి కాలువలను పూర్తి చేసి అన్ని గ్రామాలకు నీరందించాలని, మండలంలో అస్తవ్యస్తంగా ఉన్న లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయాలని, గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కారం




చేయాలని జరిగే సిపిఎం పాదయాత్రకు ప్రజలందరూ మద్దతి ఇచ్చి భాగస్వామ్యం కావాలని తెలిపారు. ద

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైల్ల ఆశయ్య,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య,,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కందుల హనుమంతు,మండల కమిటీ సభ్యులు గొరిగే రజిత,గొరిగే సోములు, గాదె నరేందర్, ఎండి రషీద్ భావండ్లపల్లి బాలరాజు,వేముల సైదులు,మేడి గణేష్ పులిబిక్షం తదితరులు పాల్గొన్నారు.




## పంట రుణాలను 10లోగా రైతులకు దరఖాస్తులు చేసుకోవాలి

**మోత్కూరు మార్చి 05 (వార్త వేదిక సూర్య):** రైతు సేవా సహకారం సంఘం లో కొత్తగా పంట రుణాల కోసం తీసుకునేందుకు ఈ నెల 10లోగా రైతులు దరఖాస్తులు చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ పేలపూడి .వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం నాడు ఆ సంఘం కార్యాలయంలో తన అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘం సభ్యులు నుండి పంట రుణాలు తీసుకున్న వారు ప్రతి ఆరు నెలలకొకసారి తమ అప్పులను 7% సాధారణ వడ్డీతో చెల్లించి రెన్యూవల్ చేసుకున్నచో సాధారణ వడ్డీతో 3% బ్యాంక్ నుండి అప్పు ఖాతాలలో జమ చేయబడుతుందన్నారు. అప్పులు సకాలంలో చెల్లించని వారికి సాధారణ వడ్డీతో 7%తో పాటు 6% అపరాద రుసుం విధించ బడుతుందని తెలిపారు.

## ప్రాధమిక పాఠశాల హెచ్.ఎం.గా బోళ్ల హన్మంత్ ఇంచార్జి బాధ్యతలు

**మోత్కూరు: మార్చి 05( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండల పరిషత్ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఆ పాఠశాల పని చేస్తున్న ఉపాధ్యాయులు బోళ్ల హన్మంత్ బుధవారం నాడు ఇంచార్జి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దాచారం మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్ ఆధ్వర్యంలో హెచ్ ఎం.హన్మంత్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు అండలమ్మ, లలిత యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మండల అధ్యక్షుడు మెంట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్, హరీష్‌రావులను విమర్శించే హక్కు సామేల్ లేదు

**మోత్కూరు మార్చి 05 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పదవుల త్యాగం చేసిన కేసీఆర్, హరీష్ రావు విమర్శించే నైతిక హక్కు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ లేదని మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు.బుధవారం నాడు మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ కేసీఆర్ లేకపోతే సామేల్ అనేవారు లేరని..బి.ఆర్.ఎస్ పార్టీ ద్వారా ఎదిగి నేడు ఎమ్మెల్యే అయ్యి మతి భ్రమించి తమ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికి వరకు ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని17 నెలలు మీరు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా మోత్కూరు ఆర్టీసీ, బస్ డిపో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల బునాది కాల్వ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో బి.ఆర్.ఎస్ మండల



అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ ఎం.పి.టి.సి. పానుగళ్ల విష్ణు, బి.ఆర్.ఎస్.మండల నాయకులు కొండ సోమల్లు, గజ్జి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకి పెన్నులు ప్యాడ్‌ల పంపిణీ

### ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల, మార్చి 05(వార్త వేదిక సూర్య):** నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్య అనుచరులు చిట్యాల మండలం, వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నరసింహా గౌడ్ సతీమణి అంతటి పారిజాత జన్మదిన సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతర అంశాల శ్రావణ్ గోలి నరేష్ ల ఆధ్వర్యంలో వెలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆరూరి నరసింహ, మాజీ వార్డు సభ్యులు కాటం సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేశబోయిన మల్లేష్, గోలి మహేష్, చింతకింది వెంకటేష్, వడ్డేపల్లి శివప్రసాద్, ఎండి అమీర్, ఉమ్మెత్తల శివ, ఆరూరి శివకుమార్, గుండ్లపెల్లి సైదులు, బైకానీ స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా స్వామివారి రథోత్సవం

**భూదాన్ పోచంపల్లి,మార్చి 5(వార్తా వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని గంగా పార్వతీ సమేత బసవలింగేశ్వర స్వామి కళ్యాణ రథోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రథోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది . పూలతో అలంకరించిన రథం పై స్వామి వారిని ప్రతిష్టించి పురవీధుల గుండా రథం ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తాళమేల మృదంగ వాయిద్యాలతో భక్తి రస విన్యాసాలతో కోలాటాల ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకుంది. భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏనుగు మహిపాల్ రెడ్డి , మాజీ , ధర్మకర్తలు వనం లక్ష్మణ్, కర్నాటి పురుషోత్తం , సిద్ధగోని మహేష్, నోముల యాదిరెడ్డి, మైసగోని మహేష్ , కొండమడుగు చంద్రయ్య , కప్పల ప్రేమ్ కుమార్, జింకల జయసూర్య, గాజుల కళావతి, ఒంటెద్దు యాదయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 25% రాయితీతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్రమబద్దీకరణ: కమీషనర్

**మోత్కూరు మార్చి 05 (వార్త వేదిక సూర్య):** 25%రాయితీతో ఎల్.ఆర్.ఎస్.దరఖాస్తులను క్రమబద్ధీకరణచేసుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిదని ఇట్టి అవకాశాన్ని ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్ అన్నారు. బుధవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశంలో కమీషనర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ గతంలో 2020 సంవత్సరంలో 1000 రూపాయలు చెల్లించి ఎల్.ఆర్.ఎస్.కు దరఖాస్తు చేసుకున్న



దరఖాస్తుదారులు వెంటనే 25% రాయితీతో ఫీజు చెల్లించి తమ యొక్క ప్లాట్లను క్రమబద్ధీకరించుకొనుటకు అవకాశం ఉందన్నారు.ఇట్టి క్రమబద్ధీకరణకు చివరి తేది 31 మార్చి 2025.లో చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ శ్రీకాంత్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం

**మోత్కూరు: మార్చి 05 (వార్త వేదిక సూర్య):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు మొత్తం 492 మందిలో 371 తెలుగు సబ్జెక్ట్ లో సంస్కృతిలో ఒక్కరు ఒకేషనల్ గ్రూప్ లో 102 మంది విద్యార్థులు హాజరైనట్లు, 18 మంది గైర్హాజయర్ అయినట్లు చీఫ్ సూపరిండెంట్ జి.పరుషరాములు తెలిపారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 05-03-2025, బుధవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 15,18,012/-**

**శ్రీ స్వామి వారికి 736 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 36,800/- |
| ప్రధాన బుకింగ్ | - | 30,000/- |
| కైంకర్యములు | - | Nill/- |
| సుప్రభాతం. | - | 400/- |
| బ్రేక్ దర్శనం. | - | 79,800/- |
| వ్రతాలు | - | 44,800/- |
| వాహన పూజలు | - | 4,800/- |
| VIP దర్శనం | - | 1,05,000/- |
| ప్రచారశాఖ | - | 11,600/- |
| పాతగుట్ట | - | 19,610/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,06,000/- |
| యాదఋషి నిలయం | - | 27,070/- |
| సువర్ణ పుష్పార్చన | - | 51,800/- |
| శివాలయం | - | 6,700/- |
| శాశ్వత పూజలు. | - | 42,500/- |
| పుష్కరణి | - | 800/- |
| ప్రసాదవిక్రయం | - | 5,00,180/- |
| లాకర్స్ | - | 240/- |
| అన్నదానం | - | 13,685/- |
| విమాన గోపురం | - | 1,36,227/- |
| లీజెస్ | - | 2,95,000/- |
| ఇతరములు | - | 5,000/- |








## కొండమల్లేపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా స్వాపరిపాలన దినోత్సవం

దేవరకొండ మార్చి 5, (వార్తా వేదిక సూర్య): ఉండమల్లేపల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎంపీడీవో బాలరాజ్ రెడ్డి, కొండ మల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గద్దల సైదమ్మకు శ్రద్ధాంజలి

**టిడిపి నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ యాతాకుల అంజయ్య.**

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి05(వార్త వేదిక సూర్య): కట్టంగూర్ మండల చెర్వన్నారం గ్రామానికి చెందిన బంధువుయగు గద్దల సైదమ్మ అనారోగ్యం కారణంగా మరనించినందున వారి పార్థీవదేహంపై తెలుగుదేశం పార్టీ



నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ యాతాకుల అంజయ్య పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన వారి కుటుంబ సభ్యులను ప్రమార్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పార్టీ రాష్ట్ర యస్సీ సేల్ ప్రధానకార్యదర్శి గద్ధపాటి వెంకటేశ్వర్లు, మరియు మా బందువులు పోడేటి వెంకటేశంగారు,చిలుముల చింతాలుగారు, గుడపురిసైలు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా..

**మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.వి కృష్ణవేణి**

**అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ**

నల్లగొండ టౌన్, మార్చి 5 (వార్తా వేదిక సూర్య): అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.వి కృష్ణవేణి అన్నారు. బుధవారం స్థానిక టీఎన్జీవో కార్యాలయంలో జిల్లా అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆమె ఆవిష్కరించి మాట్లాడుతూ అంగన్వాడీల పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. అంగన్వాడీలు సక్రమంగా విధులు నిర్వహించి, చిన్నారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి



చేయాలని అన్నారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి మాట్లాడుతూ.. అంగన్వాడీల జీతం పెంచేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు చేస్తున్న సేవలు ఎనలేనివని అన్నారు. రాష్ట్ర కన్వీనర్ నామిరెడ్డి నిర్మల మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్లను, ఆయాలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేసి వారికి సమాన వేతనం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు జొన్నలగడ్డ వెంకటరమణ, కార్యదర్శి మజ్జిగపు సునీత, కోశాధికారి పుట్ట సునీత, సి డిపిఓ మమత అసోసియేషన్ ప్రెసిడెంట్ శశికళ, కుర్షితా బేగం, రజియా సుల్తానా, శిరీష, లక్ష్మీ,రాజ్యం, కౌసర్,టిఎన్జీవో నాయకులు జయరావ్, సైదులు, రణదీవే జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## టైలరింగ్ మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి

**హిందూ ఫౌండేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు సిరిప్రోలు ఉమా భారతి.**

నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5. (వార్త వేదిక సూర్య): హిందూ ఫౌండేషన్ నల్గొండ జిల్లా వారు అహల్యభాయ హెూల్కర్ ఆదర్శంతో మహిళా సాధికారత కోసం చేపట్టిన ఉచిత కుట్టు శిక్షణ మొదటి బ్యాచ్ (ఫిబ్రవరి-25) దిగ్విజయముగా బుధవారం ముగిసినది. ఈ వీడ్కోలు సమావేశంలో శిక్షణ పొందిన మహిళలు ఫౌండేషన్ చీఫ్ రమేష్ నేత, జిల్లా అధ్యక్షురాలు ఉమాభారతి ల ను మరియు జిల్లా కార్యదర్శి చిలుకూరి రాజ్యలక్ష్మి లును శాలువాలతో సత్కరించి, గురుదక్షిణ గా పగిళ్ల పద్మ ని కూడా సన్మానిస్తూ తమ కృతజ్ఞతలు తెలియజేశారు.



# బిజెపిపై పొలిటికల్ ఫైట్ జరగాలి

**బిజెపి విధానాలను ఎండగట్టడంలో కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు విఫలం**

**ప్రభుత్వ వైఫల్యమే ఎస్ఎల్‌బిసి ప్రమాదానికి కారణం.**

**విలేకరుల సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి05(వార్త వేదిక సూర్య): రాష్ట్రానికి ప్రమాదకరంగా మారబోతున్న బిజెపి విధానాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు విఫలం చెందాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ సిపిఎం కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాయ మాటలతో, మతోన్మాదంతో ప్రజలను రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలుపొందాలని బిజెపికి చూస్తుందని అందులో భాగంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు. బిజెపికి తామే ప్రధాన శత్రువు అని, తమ పార్టీ మాత్రమే అడ్డుకుంటుందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రాష్ట్రంలో బిజెపి అడ్డుకోలేకపోతుందని విమర్శించారు. కేవలం బిఆర్ఎస్ పార్టీని విమర్శించడమే తప్ప బిజెపి విధానాలను ఎండగట్టడం లేదని ధ్వజమెత్తారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ కూడా అదేవిధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు బిజెపికి బిఆర్ఎస్ సహకరిస్తుందని కాంగ్రెస్ చెప్పడం, కాంగ్రెస్ బిజెపి పార్టీలు రెండు ఒకటేనని బిఆర్ఎస్ చెప్పడం తో ఒకరికొకరు విమర్శ చేసుకుంటున్నారే తప్పా బిజెపిని సైదాంతిక, రాజకీయ పరంగా విమర్శించడం లేదని ఎద్దవ చేశారు. ఇదే విధంగా కొనసాగితే తెలంగాణకు బిజెపి ప్రమాదం పొంచి ఉంటుందని ప్రధాన రాజకీయ పార్టీలు బిజెపిని అడ్డుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. భవిష్యత్తులో బిజెపి పై పొలిటికల్ ఫైట్ జరగాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ప్రమాదంపై తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలోకి తీసుకెళ్తామన్నారు. రాజస్థాన్ లో ఓ చిన్న కేసు విషయంలో పోలీసులు అర్ధరాత్రి ఇంట్లో చొరబడి ఆరు నెలల చిన్నారి చావుకు కారణం అయ్యారని, ముస్లిం వ్యతిరేకంగా పాలన చేయడమే ఆ పార్టీ లక్ష్యమన్నారు. మోడీ ప్రభుత్వం ఫాసిస్టు లక్షణాలు కలిగి ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు కేవలం బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ పైనే ఏదో గొప్పలు చేసినట్టు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. 50% రిజర్వేషన్ దాటవద్దని సుప్రీంకోర్టు చెప్తున్నా ఆ విషయం దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్లో బీసీ కులగణన ఆమోదం పొందదనే దృష్టితోనే బీసీ కులగణన చేసినట్లు చెప్పుకుంటున్నారన్నారు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వ నాటకం మని విమర్శించారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటన దురదృష్టకరమన్నారు.



ప్రభుత్వ వైఫల్యమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నామన్నారు. సొరంగ మార్గం తొవ్వేటప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని విమర్శించారు. చేతులు కాలాకా ఆకులు పట్టుకున్న చందంగా ప్రభుత్వ తీరు ఉన్నదన్నారు.బీఆరెస్ ప్రభుత్వ హయంలో సొరంగ పనులు పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కూడా ఒరగబెట్టింది ఏమి లేదన్నారు.

ప్రధాన పార్టీలు పరస్పర విమర్శలు మాని ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం ఖమ్మం, నల్గొండ జిల్లా కార్యదర్శులు నూనె నాగేశ్వర్ రావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం.,వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, ఎండి సలీం, నాయకులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, కోడి రెక్క మల్లయ్య, అరుణ, పల్లా బిక్షం తదితరులు పాల్గొన్నారు.







# 10 వ తరగతి విద్యార్థులు 10కి 10 జిపిఏ సాధించే విధంగా ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు కృషి చేయాలి

- కేజీబీవీ ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు పనిచేయాలి.
- పేద పిల్లల్ని సొంత పిల్లల్లాగా భావించి మంచి చదువు అందించాలి.
- రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి05(వార్త వేదిక సూర్య): పదో తరగతి విద్యార్థులు 10 కి 10 జిపిఏ సాధించే విధంగా ప్రిన్సిపాల్ తో పాటు, ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయానానల్గొండ జిల్లా, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ప్రారంభయానికి వచ్చిన సందర్భంగా కేజీబీవీ పాఠశాలను సందర్శించారు.

కేజీబీవీ ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు పనిచేయాలని, పేద పిల్లల్ని సొంత పిల్లలుగా భావించి మంచి చదువు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత పెంచేలా బోధన ఉండాలని ఇందుకు ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో మూడు నెలల్లో ఉత్తమ ఫలితాలను చూపిస్తే పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కలుగజేస్తామన్నారు. అతి ముఖ్యమైన తాగునీరు, ప్రహరి నిర్మాణాన్ని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి కనగల్ కేజీబీవీ పాఠశాలలో అన్ని సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపడంతోపాటు, కలర్లు వేయించడం జరిగింది చెప్పారు.

అంతకుముందు మంత్రి కనగల్ జెడ్పిహెచ్ఎస్ లో ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన తాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు . అంతేకాక తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని చెప్పారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఇతర అధికారులు ,ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్లను ఏ,బి,సి,డిలుగా వర్గీకరించాలి

**మాదిగ ఉపకులాల వాటా 11% ఇవ్వాలి.**

**ఎం ఎస్ పి.జిల్లా అధ్యక్షులు బకరం శీను మాదిగ బోడ సునీల్ మాదిగ**

దేవరకొండ మార్చి 5 వార్తా వేదిక సూర్య) : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నాడు మార్కెట్ యార్డ్ నుండి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఏదుల ఎల్లయ్య మాదిగ అధ్యక్షతన డప్పుల ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శీను మాదిగ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో కన్వీనర్ బోడ సునీల్ మాదిగ హాజరై మాట్లాడుతూ మానవతా ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాలకు పీడిత వర్గాలకు అండగా నిలిచి అనేక ఫలితాలు సాధించిన చరిత్ర ఉందని వారు అన్నారు.అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించిన జస్టిస్ సెమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు ఉన్నాయి .అని వాటిని సవరించి ఎస్సీ రిజర్వేషన్లను నాలుగు భాగాలుగా



ఏబిసిడిలుగా వర్గీకరించాలని, మాదిగ మరియు ఉప కులాలకు 11 శాతం వాటా కల్పించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగ ఎమ్మెల్యేలకు రెండు మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మారపాక గోపాల్ చింతకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీనివాస్ చిన్న అడిసర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు పేర్వాల మాజీ ఎంపీటీసీ వెంకటయ్య పెండ్లిపాకుల మాజీ ఎంపీటీసీ వస్కుల మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పంది అనిల్ మాదిగ చింతకుంట్ల ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వాస్కుల శ్రీనివాస్ పెండ్లిపాకుల అధ్యక్షులు



వసుకుల కృష్ణయ్య కోల్ ముంతలపాడు అధ్యక్షుడు వసుకుల యాదయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పంది అంజయ్య పంది పెద్ద సాయిలు ఎదుల పెద్ద అంజయ్య పంది నాగార్జున్ పంది గోపి ఎదుల వెంకటేష్ ఆదాం దావీద్ శంకర్ తిరిగి నాగేష్ పంది మధు ఎదుల శీను ఎదుల కొండలు పంది చిన్న అనిల్ వెంకటేష్ ఆడపు లింగయ్య వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాబ్ కార్డుతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్**

దేవరకొండ మార్చి 5(వార్తా వేదిక సూర్య): జాబ్ కార్డు కలిగి జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేసిన కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకొని భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పీఏ పల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశంలో కూలీల స్థితిగతులను తెలుసుకొని ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేడు జాబు కార్డుకు, ఉపాధి హామీ పనికి లింకు పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు.



ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం జాబు కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డు ఇవ్వడం లేదని గ్రామీణ ఉపాధి చట్టం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే దానిని అమలు చేయకపోతే ఎట్లా అని ప్రశ్నించారు. ఇప్పటికే పేదలు గతంలో ప్రభుత్వం ఇచ్చిన నిరుపేదలకు పోరంబోకు భూమిచెట్లు,పుట్టలు, గుట్టలకు సంబంధించిన భూములకు రైతు భరోసా కింద డబ్బులు ఇవ్వడంలేదని మరోపక్క భూమి ఉందనే పేరుతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా ఇవ్వడం లేదని మరి ఇలాంటి పేదల పరిస్థితి ఏమి కావాలో ప్రభుత్వమే ఆలోచన చేసి పరిష్కారం చేయాలని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్స్ కోసం అనేకమంది దరఖాస్తు పెట్టుకొని ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వము అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా కూడా 14 రకాల నిత్య వసర సరుకులను అందించాలని రోజు కూలి 600 రూపాయలు కుటుంబానికి 200 రోజులు పని కల్పించి పెండింగు బిల్లును చెల్లించాలనిడిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలుగా నూటికి 70 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని వారందరికీ ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని, వ్యవసాయ కూలీలకు వైద్యం కూడా ఉచితంగా అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు కావలి కృష్ణయ్య ఆర్ సత్యనారాయణ కూలీలు అవలీల హామీన బి ధనలక్ష్మి బి కొటేష్ రాంబాబు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.






## నకిరేకల్ పట్టణ అభివృద్ధికి కృషి

### - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి05(వార్త వేదిక సూర్య):**
నకిరేకల్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని5, 8,9, వార్డులో రూ. 60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత – శ్రీనివాస్, PACS చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## సైబర్ నెరవేళ్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి05(వార్త వేదిక సూర్య):**
సైబర్ నేరగాల్లపై అప్రమత్తంగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజలను కోరారు. సైబర్ నేరగాళ్లు వేముల వీరేషాన్ని వీడియో కాల్ చేసి డబ్బులు డిమాండ్ చేసిన దానిపై స్పందించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించడం




కోసం సెల్ఫోన్ రింగ్టోన్ ని సైబర్ నేరాలపై అవగాహన కోసం పెట్టాము అన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో ప్రజలు పడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.ప్రజలంతా సెల్ ఫోన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సైబర్ నేరాలపై ఉక్కు పాదం మోపింది అన్నారు. విఐపిలను సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేసినారన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో పడి కొందరు ఆర్థికంగా నష్టపోతున్నారు అన్నారు. ఫైబర్ నేరగాళ్ల విషయంలో ఆన్లైన్ గేమింగ్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అన్నారు.



## ఉద్దీపన పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5.(వార్త వేదిక సూర్య):**
నకిరేకల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం స్థాపించిన ఉద్దీపన వివియం పాఠశాలలో బుధవారం ఉద్దీపన వివియం ఎయిడెడ్ పాఠశాల నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ హోదాలలో వారికి కేటాయించబడిన పోస్టులను సమర్థవంతంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త ఉద్దీపన అడ్వైజర్ డాక్టర్ కె.ఎన్. ఆనందన్ విద్యార్థుల ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటారని , బాధ్యతాయుతమైన పౌరులుగా తయారవుటకు ఇది వేదిక అవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా స్వపరి పాలన కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసిన విద్యార్థులకు బహుమతులను ఆనందన్ సార్ అందించారు. దినోత్సవం లో ఈ కార్యక్రమంలో 21 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా 20 మంది విద్యార్థులు మినిస్టర్, కలెక్టర్, డీఈవో ఎంఈఓ ,ఇతర పోస్టులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర భద్రయ్య ఉద్దీపన అకాడమీక్ కోఆర్డినేటర్ కె రామకృష్ణ ,ఉపాధ్యాయులు రామయ్య ,జీవన్ ,సోనీ ,హారతి, నాగజ్యోతి నందన తదితరులు పాల్గొన్నారు.



# రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పించాలి

- అన్ని పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.
- స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలి.
- రైతు భరోసా, రుణమాఫీ, సన్నధాన్యానికి 500 బోనస్, ఎస్సారెస్పీ ద్వారా చివరి భూములకు సాగునీరు, ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 30000 చెల్లించాలి.
- సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం ) ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టరేట్ ముందు ఎండిపోయిన వరి చేనుతో రైతుల నిరసన..



**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి05(వార్త వేదిక సూర్య):**
రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి, ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా ( ఎస్ కే యం ) జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి, మందారి డేవిడ్ కుమార్, షేక్ నజీర్, నల్లద మాధవరెడ్డి, నారా బోయిన వెంకట యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ( ఎస్ కే యం ) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాత రుణాలను రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేసిన పాపాన పోలేదని విమర్శించారు. రైతులందరికీ రుణమాఫీ అమలు చేసి, రైతు భరోసా అందించాలని కోరారు. ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించి నూతనకల్, మద్దిరాల, ఆత్మకూరు, చివ్వెంల, మోతే, పెన్ పహాడ్, మునగాల, నడిగూడెం మండలాల రైతాంగాన్ని కాపాడాలని కోరారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు రాకపోవడంతో అనేక గ్రామాలలో వేలాది వరి పొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెవిన్యూ అధికారులు గ్రామాలలో తిరిగి ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి, సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా ( ఎస్కేయం ) జిల్లా కన్వీనర్లు వరికుప్పల వెంకన్న, బొడ్డు శంకర్, దండ వెంకటరెడ్డి, మట్టిపల్లి సైదులు, ములకలపల్లి రాములు,పోటు లక్ష్మయ్య,పల్లె వెంకటరెడ్డి, కరీం, కందాల శంకర్ రెడ్డి, మేకల కనకారావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, షేక్ సైదా, కొప్పుల రజిత, బెల్లంకొండ సత్యనారాయణ నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, మందడి రామ్ రెడ్డి, వి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వట్టపు సైదులు, ఉదయగిరి, పోలె బోయిన కిరణ్, వల్లపు దాసు సాయికుమార్,మైబెల్లి, పోసనబోయిన హుస్సేన్,బండి రవి, బత్తుల జనార్ధన్,గుండు నగేష్, బో ల్లె వెంకన్న, యానాల సోమయ్య, ఏనుగుల వీరాంజనేయులు, ఉమేష్, ఆసిఫ్, మేరెడ్డి కృష్ణారెడ్డి, సుందరి వీర రాఘవులు,బొడ్డు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### సైబర్ జాకృత్క దివాస్ సందర్భంగా నల్గొండ మెడికల్ కాలేజీలో అవగాహన కార్యక్రమం.

### సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ.







**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి05(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, నల్గొండ సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో, నల్గొండ డి.ఎస్.పి కే శివరాం రెడ్డి సూచన మేరకు, నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నల్గొండ వన్ టౌన్ పరిధిలోని నల్గొండ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సైబర్ జాకృత్క దివాస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఇట్టి కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సైబర్ నేరాలు పలు రకాలుగా ఉంటాయని వాటిపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్, సైబర్ స్టాకింగ్, వర్క్ ఫ్రం హోం పేరుతో మనల్ని ఆకర్షితులను చేస్తూ, కొన్నిసార్లు భయభ్రాంతులకు గురి చేస్తూ మన నుండి డబ్బులను కాజేస్తారని వివరించారు. అట్టి వాటిని నమ్మకూడదని, ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని, తదుపరి సమీప పోలీస్ స్టేషన్ ని సంప్రదించమని తెలియజేశారు.
నేటి సమాజంలో ఇంటర్నెట్ వినియోగం పెరిగిందని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియా వాడకం సరైన పద్ధతిలో ఉండాలని, మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టుకోకూడదని, ఇంటర్నెట్ అనేది జ్ఞానాన్ని పెంచుకోవడానికి తప్ప, మరొక విధంగా వాడకూడదని, ముఖ్యంగా విద్యార్థినిలు వారి వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకపోవడం మంచిదని, అపరిచిత వ్యక్తులను ఫేస్బుక్లో గాని, ఇన్స్టాగ్రామ్ లో గాని, మరి ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో స్నేహితులుగా యాక్సెప్ట్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లను అటెండ్ చేయకూడదని, అదేవిధంగా విద్యార్థులు బెట్టింగ్ యాప్ లకి దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు మొదట డబ్బు ఆశ చూపి, తదుపరి మన ఫోన్లో ఉన్న డేటాను తస్కరించి, తద్వారా మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బులను కొట్టేస్తారని వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ఫ్యాకల్టీ, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ , వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ,ఎస్సై సైదులు , సైబర్ క్రైమ్ సిబ్బంది రియాజ్, మోక్షిత్, ఫారుక్ మరియు మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్బిసి టన్నెల్ ప్రమాదంపై నిపుణులతో సమగ్ర విచారణ జరపాలి

### కాంట్రాక్టర్ని బ్లాక్ లిస్టులో పెట్టాలి.

### మరణించిన కార్మికులకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి.

### బీసీ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ




**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి05(వార్త వేదిక సూర్య):**
ఎస్ఎల్బిసి టెన్నెల్ ప్రమాదంపై నిపుణులతో సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
బుధవారం ఎస్ఎల్బిసి ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. తరం కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 22న ఉదయం ప్రమాదం జరిగితే 11 రోజులు గడిచిన గల్లంతైన కార్మికుల ఆచూకీ తెలవకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడం ముందుచూపు లేకపోవడం జియాలజికల్ అధికారుల వైఫల్యం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఇద్దరు ఇంజనీర్లు 6 మంది కార్మికులు గల్లంతయ్యారని అన్నారు.
మరణించిన కార్మికుల కుటుంబాల ఆక్రందన హృదయ విదారకంగా ఉందని ఆ కార్మికుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,ప్రమాదానికి కారణమైన కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. 1979 వలస కార్మిక చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఈ చట్టాలను పకడబందీగా అమలు చేయకపోవడం కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరిగి కార్మికుల ప్రాణాలు గాలిలో దీపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరావడం కాకుండా ఉండాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సమస్యల పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు, జిల్లా ఉపాధ్యక్షులు అద్దంకి నరసింహా, పోలే సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ సైదాచారి, నాయకులు అవుట రవీందర్, కత్తుల శంకర్, బి వెంకన్న, వెంకట్రావు కాశమ్మ, ఎస్ వెంకటయ్య లింగస్వామి, ఏ నరసింహ చారి, గిరి.తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి కాలని నుండి శేషమ్మ గూడెం లింక్ రోడ్డు బీటీ రోడ్ వేయాలి : సీపీఎం

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి05 (వార్త వేదిక సూర్య):**
నలగొండ పట్టణంలో మూడవ వార్డు శేషమ్మ గూడెం వార్డు కార్యాలయానికి వెళ్లడానికి ఎస్టి కాలనీ నుండి లింక్ రోడ్డు మరమ్మతులు చేపట్టి బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యడిమాండ్ చేశారు. బుధవారం ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఎస్టీ కాలనీ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించడం జరిగింది. ఎస్టి కాలనీ పట్టణంలోని మూడో వార్డు పరిధిలో ఉంటుందని వార్డు కార్యాలయం శేషమ్మ గూడెంలో ఉందని అన్నారు. వార్డు కార్యాలయం కు వెళ్లడానికి సరైన రోడ్డు లేక రామారం, తానేదార్ పల్లి మీదుగా ఐదు కిలోమీటర్లు తిరిగి వెళ్ళవలసి వస్తుందని అన్నారు. ప్రస్తుతం గుంతలమయమై కంపచెట్లతో నిండి ఉన్న రోడ్డును మరమ్మత్తులు



చేపట్టి బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. దీని వలన ఎస్టీ కాలనీ ప్రజలు వార్డు కార్యాలయంకు రావడానికి దూర భారము తగ్గుతుందని అన్నారు. ఎస్టీ కాలనీలో ఇంటింటికి మిషన్ భగీరథ నల్లాలు కనెక్షన్ ఇవ్వలేదని పానగల్లు చెరువు పక్కన ఉండి కూడా మంచినీటికి కొరత ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే ఇంటింటికి పైప్ లైన్లు వేసి నల్లా కరెక్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2013లో మున్సిపాలిటీలో విలీనం అయిన తర్వాత ఉపాధి హామీ పని కోల్పోయి ప్రజలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణాల్లో భూమిలేని పేదలకు వర్తింపజేసి సంవత్సరానికి 12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, 3వ వార్డు సీపీఎం శాఖ కార్యదర్శి రుద్రాక్ష రామచంద్రయ్య, శాఖ సభ్యులు నకిరేకంటి జానయ్య, రాములు, శ్రీను, కనకయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు






## గుండ్రాంపల్లిలో అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం

**చిట్యాల, మార్చి05(వార్త వేదిక సూర్య):**
చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో వి హెచ్ ఎస్ ఎన్ డి పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఏఎన్ఎం లు హేమలత. మల్లేశ్వరి. సాయి వాణి లు పాల్గొని గర్భవతులు తీసుకోవాల్సిన వంటి ఆహారం మెలుకువలు గురించి వివరించడం జరిగింది అనంతరం గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రక్తహీనత మరియు ఆరోగ్య సూచనలు అంగన్వాడీ టీచర్స్ గర్భవతులకు బాలింతలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ పి లక్ష్మి. బీ జంగమ్మ. కవిత కిష్టమ్మ. ఆశా వర్కర్లు లక్ష్మీ దేవమ్మ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**చౌటుప్పల్, మార్చి05(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహమ్మద్ అలంగిర్ (48) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించినట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు. గత నెల 17వ తేదీన పోచంపల్లి మండలంలోని ఫిలాయిపల్లి గువ్వలేటి గ్రామంలో వెల్డర్ గా పనిచేసే బీహార్ కు చెందిన ఎండీ .అలంగిర్ వెల్డింగ్ షాప్ యజమాని స్నేహితుని బైక్ ఏపీ 29 బిటి 2190 యునికార్న్ పై ఎవరికి చెప్పకుండా గువ్వలెటీ గ్రామం నుండి దండు మల్కాపురం ఉదయం 9:30 గంటల ప్రాంతంలో వచ్చి ఆందోల్ మైసమ్మ గుడి సమీపంలో గల టర్నింగ్ దాటుతుండగా బైక్ అదుపు తప్పి రాయిని ఎక్కి అడుగుతప్పి కింద పడగా తలకు, మెడకు బలమైన గాయాలు కాగా వెంటనే స్థానికులు ఘట్కేసర్ గవర్నమెంట్ హాస్పటల్ తరలించారు. అతని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. వాళ్ళ ఫ్యామిలీ మెంబర్స్ హాస్పిటల్ కు చేరుకొని వెంటనే అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కు తరలించారు, కానీ అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం రాత్రి 11:20 గంటల సమయంలో అతను మరణించినట్లుగా ఇన్స్పెక్టర్ తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం పట్ల చిట్యాల మండలం మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ హర్షం



**చిట్యాల,మార్చి05(వార్త వేదిక సూర్య):** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి చిన్నమెల్ అంజిరెడ్డి విజయం సాధించినందుకు బీజేపీ చిట్యాల మున్సి పాలిటీ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నల్గొండ జిల్లాలో కూడా ఎమ్మెల్సీ.. ఎమ్మె ల్యేలు కూడా గెలువబోతున్నామని ధీమాతో వ్యక్తం చేశారు తెలంగాణలోని నల్లగొండ కూడా బిజెపి పట్ల ఆకర్షితులై బిజెపిలో చేరు తున్నారని ఉమ్మడి నల్లగొండ జిల్లా బిజెపికాంగ్రెస్ ఢీకొని శక్తిగా ఎదిగి స్థానిక ఎన్నికల్లో బిజెపికి మద్దతుగా ప్రజలు నిలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు.

## రికార్డులు ట్యాంపరింగ్ చేసినందుకు ఇద్దరు గిర్ధావర్‌లు సస్పెండ్

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5 (వార్త వేదిక సూర్య):**
మోతే తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను ట్యాంపరింగ్ చేసినందుకు గాను ఇద్దరు గిర్ధ వార్ లను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మోతే మండల గిర్ధవార్ గా విధులు నిర్వహిస్తున్న జే నిర్మలదేవి, అదనపు గిర్ధవార్ షేక్ మన్సుర్ అలీలు పాత పహాణి రికార్డులలో పేర్లు లేకపోయినా పేర్లు ఉన్నట్లు సృష్టించి ధరణి లో మిస్సింగ్ సర్వే నెంబర్లు కింద 11 దరఖాస్తులు చేపించి భూమి ఉన్నట్టు తప్పుడు ధ్రువీకరణ చేసి పంపించటం జరిగిందని అన్నారు. నిన్న రాత్రి ఇట్టి విషయమై కలేక్టర్ మోతే తహసీల్దార్ కార్యాలయానికి వేళ్ళి రికార్డులు పరిశీలించి ట్యాంపరింగ్ చేయటం జరిగిందని నిర్దారించడమైనది. పలు రికార్డులను ట్యాంపరింగ్ చేసి ఉన్నత అధికారులను తప్పుదోవ పట్టించిన మోతే మండల గిర్ధవార్లు జే నిర్మలదేవి, అదనపు గిర్ధవార్ షేక్ మన్సుర్ అలీ లను సస్పెండ్ చేస్తున్నట్లు అలాగే తదుపరి విచారణలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.


పరీక్ష కేంద్రం వద్ద హాల్ టికెట్లను తనిఖీ చేస్తున్న సిబ్బంది


పరీక్ష హాల్‌ను చూసుకుంటున్న విద్యార్థులు


పరీక్ష రాసేందుకు వెళుతున్న విద్యార్థులు

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**చౌటుప్పల్, మార్చి05(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు గాను పరీక్షా కేంద్రాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్త కోసం 144 సెక్షన్ విధించారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష హాలులోకి రానివ్వం అనే నిబంధనలను సడలించి కొంత వెసులుబాటు కల్పించడంతో అందరూ ప్రశాంతంగా పరీక్షను రాశారు.





## స్థానిక ఎన్నికల్లో సామాజిక, సేవ దృక్పథం ఉన్న యువతకు అవకాశాలు ఇవ్వాలి

**టి. ఎస్ .టి వి. వ్యవస్థాపక అధ్యక్షుడు నర్రి స్వామి**

**చౌటుప్పల్,మార్చి05(వార్త వేదిక సూర్య):**
మునుగోడు నియోజకవర్గంలోని స్థానిక చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మునుగోడు నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సామాజిక సేవా దృక్పథం ఉన్న చదువుకున్న యువకులకు అవకాశాలు కల్పించాలని పాలకవర్గాలు మాటలకు మాత్రం సేవా దృక్పథం అలవర్చుకోవాలి.

యువత రాజకీయాల్లో రాణించాలని చెప్పడం మాత్రమే కాకుండా వారిని ప్రోత్సహించే విధంగా స్థానిక సంస్థల్లో అన్ని పార్టీలు యువతకు సామాజిక సేవా దృక్పథం ఉన్న విద్యావంతులకు అవకాశాలు కల్పించాలని మా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.

పార్టీలు సామాజికవేత్తలను గుర్తించని ఎడల సామాజిక కార్యకర్తలకు మా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నుంచి స్థానిక సంస్థలలో ప్రాతినిథ్యం వహించడం కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు మూశం చంద్రశేఖర్ ,దువ్వ నవీన్, జిల్లా నాయకులు కృష్ణ గజేందర్ మునుగోడు నియోజకవర్గ నాయకులు వెంకటేష్ ముదిరాజ్, రవిశంకర్, రవి, కట్టెల గణేష్ రాసమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకుందాం..

**- శాంతి కమిటీ సభ్యులు**

**నల్లగొండ జిల్లా బ్యూరో. ఫిబ్రవరి 5 .(వార్త వేదిక సూర్య):**
శాంతియుత వాతావరణం లో, ప్రశాంతంగా, సోదర భావంతో ఈ సంవత్సరం రంజాన్ పండుగను జరుపుకుందామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన "శాంతి కమిటీ" సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా రంజాన్ సందర్భంగా పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనుకోకుండా విద్యుత్తు సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కరించేందుకుగాను ఒక క్విక్ రెస్పాన్స్ టీమ్ వాహనం ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ ఎస్ ఈ వెంకటేశ్వర్లును ఆదేశించారు. నల్గొండ పట్టణంతో పాటు, ముఖ్యమైన పట్టణాలలో మసీదులు, ప్రార్థన స్థలాలు, రహదారులపై పరిశుభ్రత లోపించకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. విలీన గ్రామాలలో పారిశుధ్యాన్ని జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షించాలని చెప్పారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎక్కడ బెల్ట్ షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించగా,రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రత్యేకంగా తెల్ల కార్డుదారులకు ఇచ్చే రేషన్ విషయంలో గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే శాంతి భద్రతాలను జిల్లా ఎస్పీ పర్యవేక్షిస్తారని చెప్పారు. రంజాన్ రోజున పాల వినియోగం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల పాలు ఎక్కువగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు కోరగా, డైరీ డెవలప్మెంట్ కు లేఖ రాయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే తిను బండారాల షాపులు షాపుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నంబర్ కు కాల్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసాన్ని దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడం జరుగుతుందని, గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాత్రి సమయంలో షాపుల నిర్వహణ సమయంలో ఎలాంటి మార్పు ఉండదని, పోలీస్ తరఫున ఇందుకు సహకారం ఇస్తామని,



ప్రకాశం బజార్లో సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఫుట్ పాత్ వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా రాత్రిపూట పోలీస్ ద్వారా నాకబంది నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ఎవరైనా కావాలని అపోహలు, అలజడులు సృష్టించడానికి ప్రయత్నిస్తే అటువంటి వారిని ముందే గుర్తించి బైండోవర్ చేస్తామని తెలిపారు. మత సామరస్యానికి సంబంధించి వచ్చే పుకార్లను ఎట్టి పరిస్థితులలో నమ్మొద్దని, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, బందోబస్తు విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు.

కాగా శాంతి కమిటీ సభ్యులు గోలిమదుసూధన్ రెడ్డి, కాజా గౌస్ మొహిద్దిన్, సలీం, రఫీక్, షౌరయ్య తదితరులు మాట్లాడుతూ తాగునీరు, విద్యుత్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, శాంతిభద్రతల విషయంలో జిల్లా అంతా పెట్రోలింగ్ నిర్వహించాలని, రంజాన్ పండుగ జరిగే మార్చి 31 న ఎక్కువ మొత్తంలో సమూహాలు వెళ్లే అవకాశం ఉన్నందున పెట్రోలింగ్ పెంచాలని కోరారు .ఏవైనా సమస్యలను తెలియజేసేందుకు ఒక కంప్లైంట్ సెల్ ఏర్పాటు చేయాలని, ఎల్పిజి గ్యాస్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఫుట్ పాత్ పై వ్యాపారం చేసుకునే వారికి సమయాన్ని పెంచాలని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మకుండా చర్యలు తీసుకోవాలని, మసీదుల వద్ద నమాజు సమయంలో ప్రశాంతంగా ఉండేలా చూడాలని, సీసీ కెమెరాల నిఘా ఉంచాలని, రేషన్ కార్డు పై ప్రత్యేకంగా గోధుమలు, చక్కర ఇవ్వాలని, ఆయా మసీదుల వద్ద హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ఇమామ్ లు, మొజంల బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి తదితరులు మాట్లాడుతూ శానిటేషన్, తాగునీరు, విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, రంజాన్ సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.ఆర్డీవోలు రమణారెడ్డి ,శ్రీదేవి, జిల్లా అధికారులు, శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## మే 4న నీట్ పరీక్షను ప్రభుత్వ సంస్థలలోనే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**నల్లగొండ పట్టణంలో ఆయా ప్రభుత్వ కళాశాలల, పాఠశాలలను పరిశీలించండి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5 .(వార్త వేదిక సూర్య):**
మే 4న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ సంస్థల్లోనే పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారుల ఆదేశించారు. ఇందుకుగాను నల్గొండ పట్టణంలో ఆయా ప్రభుత్వ ఆ కళాశాలలు, పాఠశాలలను పరిశీలించాల్సిందిగా ఆమె ఆదేశించారు.నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల ఏర్పాటు విషయమై బుధవారం ఆమె తన చాంబర్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సంవత్సరం ప్రభుత్వ సంస్థల్లోనే నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. కాగా నల్గొండ జిల్లా నుండి సుమారు 2800 వరకు అభ్యర్థులు నీట్ పరీక్షలు రాసే అవకాశం ఉంది. ఇందుకు అవసరమయ్యే పరీక్ష కేంద్రాలను గుర్తించి ఆ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాల్సిందిగా జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ఇన్చార్జి రెవెన్యూ



అధికారి వై.అశోక్ రెడ్డి, నీట్ ప్రవేశ పరీక్ష నోడల్ అధికారి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, డీఈఓ బిక్షపతి, డిఎస్పి రమేష్, ఇతర అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# ‘సంబరాల ఏటిగట్టు’ ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ కంప్లీట్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ ‘విరూపాక్ష’, ‘బ్రో’ బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ సంబరాల ఏటిగట్టులో కంప్లీట్ న్యూ, యాక్షన్-ప్యాక్డ్ ఇంటెన్స్ రోల్‌లో కనిపించనున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

ఇప్పటికే విడుదలైన “కార్నేజ్” టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. డెబ్యూ డైరెక్టర్ రోహిత్ కెపి గ్రిప్పింగ్ విజన్‌తో SDT పాత్రను లార్జర్ దెన్ లైఫ్ మేనర్ లో ప్రజెంట్ చేశారు. కార్నేజ్ వీడియో సాయి దుర్గ తేజ్ ఇంటెన్స్ క్యారెక్టర్ ని తెలియజేస్తుంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మూవీ టీం ఇటీవలే రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ కొరియోగ్రఫీ చేసిన ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ ని భారీ సెట్ లో పూర్తి చేశారు. చాలా రిస్క్ తో కూడుకున్న ఈ ఫైట్ సీక్వెన్స్ ని హీరో సాయి దుర్గ తేజ్ చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేశారు. ఇది ప్రేక్షకులకు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ప్రస్తుతం, టీం దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో ఒక లావిష్ సాంగ్ ని చిత్రీకరిస్తోంది. ఈ పాటలో 1,000 మంది డ్యాన్సర్స్ కనిపించబోతున్నారు. ఇది రీసెంట్ టైమ్స్ లో షూట్ చేస్తున్న అదిరిపోయే సాంగ్స్ లో ఒకటిగా నిలుస్తోంది. ?125 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న సంబరాల ఏటి గట్టు సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుంది.

# స్పిరిట్ నెక్స్‌ట్ లెవల్ మ్యాడ్‌నెస్




బాహుబలి ప్రభాస్ లాంటి హీరోని యానిమల్ డైరెక్టర్ సందీప్ వంగ డైరెక్ట్ చేస్తే ఎలా ఉంటుంది. స్పిరిట్ తో అది నెరవేరబోతుంది. మామూలుగానే ప్రభాస్ మాస్ కటౌట్ కి జస్ట్ అలా చూస్తేనే బాక్సాఫీస్ షేక్ అవుతుంది. అలాంటి ప్రభాస్ తో స్పిరిట్ అంటూ ఒక పవర్ ఫుల్ సినిమా చేస్తున్నాడని తెలుస్తుంది. అందరు దర్శకులు ఒకలా ఉంటే తను డిఫరెంట్ అంటూ కేవలం మూడంటే మూడో సినిమాలతో తన సత్తా చాటాడు. ముఖ్యంగా హీరో క్యారెక్టరైజేషన్ లో తోపు అనిపించేశాడు ఈ డైరెక్టర్. అర్జున్ రెడ్డి ఒకలా.. యానిమల్ ని మరోలా రెండు సినిమాల్లో నెక్స్‌ట్ లెవెల్ మాస్ యాటిట్యూడ్ తో వారెవా అనిపించేశాడు. ప్రభాస్ తో సందీప్ వంగ ఒక పవర్ ఫుల్ పోలీస్ కథతో వస్తున్నాడని తెలుస్తుంది. ఇప్పటివరకు చూసిన పోలీస్ సినిమాలు ఒకలా ఉంటే స్పిరిట్ సినిమా దానికి మించి ఉంటుందట. ఇక సందీప్ సినిమాలో బ్లడ్ బాత్ గురించి తెలిసిందే. సినిమాలో కొన్ని సీన్స్ అయితే ఇండియన్ స్క్రీన్ మీద నెవర్ బిఫోర్ అనిపించేలా ఉంటాయని తెలుస్తుంది. సందీప్ వంగ మ్యాడ్ నెస్ ఎలా ఉంటుందో మరోసారి చూపించేలా ప్రభాస్ స్పిరిట్ ని రూపొందించబోతున్నారని తెలుస్తుంది. ప్రభాస్ కూడా ఈ సినిమాకు కావాల్సిన విధంగా తన మేకోవర్ కి సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. ప్రభాస్ ప్రస్తుతం రాజా సాబ్, ఫౌజీ సినిమాలు చేస్తున్నాడు. ఈ ఇయర్ సెకండ్ హాఫ్ లో స్పిరిట్ ని సెట్స్ మీదకు తీసుకెళ్తాడని తెలుస్తుంది. స్పిరిట్ సినిమా 2027 రిలీజ్ ప్లానింగ్ తో ఉన్నారట. సో ప్రభాస్ సందీప్ సినీ లవర్స్ కి ఒక దుమ్ము దులిపేసే మాస్ బొమ్మని అందించబోతున్నారని తెలుస్తుంది. సందీప్ వంగ సినిమా స్క్రిప్ట్ వర్క్ నుంచే ఒక టైప్ ఆఫ్ అట్మాస్ఫియర్ సిద్ధమవుతుంది. స్పిరిట్ కి సంబందించి కూడా అదే తరహా స్క్రిప్ట్ ఇంకా స్క్రీన్ ప్లేని రెడీ చేస్తున్నాడట. ప్రభాస్ కూడా స్క్రిప్ట్ చూసే సినిమా సూపర్ ఎగ్జైటెడ్ గా ఉంటుందని భావిస్తున్నాడట.



## రామ్ చరణ్ 16 కోసం శివ రాజ్‌కుమార్ లుక్ టెస్ట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సంచలన దర్శకుడు బుచ్చి బాబు కలిసి ఆర్.సి. 16ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. ఇక కరుణడ చక్రవర్తి శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో నటించనున్నారు. ఇటీవలే చిత్రబృందం శివన్న లుక్ టెస్ట్‌ని పూర్తి చేసింది. ఇక త్వరలోనే శివన్న షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ ఉండే శివ రాజ్ కుమార్ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో కనిపించబోతోన్నారు. ఆర్.సి. 16 షూటంగ్ గత ఏడాది ప్రారంభించిన సంగతి తెలిసిందే. గత నవంబర్‌లో మైసూర్‌లో ఫస్ట్ షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఇక ఈ మధ్యే టీం హైదరాబాద్‌లో కీలక షెడ్యూల్‌ను ఫినిష్ చేసింది. ఈ చిత్రంలో జగపతి బాబు, బాలీవుడ్ నటుడు మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజికల్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ ఈ సినిమా కోసం సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కెమెరామెన్‌గా పని చేస్తున్నారు.

## “సంతాన ప్రాప్తిరస్తు” టీజర్ రిలీజ్



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా “సంతాన ప్రాప్తిరస్తు”. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా “ఏబీసీడీ” సినిమా, రాజ్ తరుణ్ తో “అహ నా పెళ్లంట” అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్ ను స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రిలీజ్ చేశారు. “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా టీజర్ చూసి సందీప్ రెడ్డి వంగా హిలేరియస్ గా ఎంజాయ్ చేశారు.

ఈ టీజర్ ఆద్యంతం సందీప్ రెడ్డిని ఎంటర్ టైన్ చేసింది. “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా టీజర్ చూసిన సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ – టీజర్ ప్రామిసింగ్ గా ఉంది, “సంతాన ప్రాప్తిరస్తు” మంచి ఎంటర్ టైనింగ్ మూవీలా అనిపిస్తోంది. అన్ని సీన్స్ నవ్వించాయి. ఈ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు. “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే – సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేసే హీరో విక్రాంత్ మీద వర్క్ ప్రెజర్ ఎక్కువే ఉంటుంది. సాఫ్ట్ వేర్ ఫీల్డ్ లో యూత్ లైఫ్ కు విక్రాంత్ ఒక ఎగ్జాంపుల్ గా కనిపిస్తాడు.

## సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మార్చి7న రీరిలీజ్



‘సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాని మార్చి7 శుక్రవారం రీరిలీజ్ చేస్తున్నాం. అప్పుడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. మహేష్ గారి అభిమానులు, వెంకటేష్ గారి అభిమానులు, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ కి వచ్చి మళ్ళీ బ్రదర్స్ మధ్య వుండే మూమెంట్స్ ని ఎంజాయ్ చేద్దామని ఇన్ని థియేటర్స్ ఫుల్ చేశారంటే చాలా హ్యాపీగా వుంది. మంచి కంటెంట్ మళ్ళీ చూద్దామని వస్తున్నారు. మంచి సినిమాలు తీస్తే థియేటర్స్ కి జనాలు వస్తారని రీరిలీజ్ లు ప్రూవ్ చేస్తున్నాయి’ అన్నారు నిర్మాత దిల్ రాజు. విక్టరీ వెంకటేష్, సూపర్ స్టార్ మహేష్ బాబు క్లాసిక్ బ్లాక్ బస్టర్ ‘సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు’. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాత దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం 2013లో విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమాని మార్చి 7న గ్రాండ్ గా రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సంక్రాంతి వస్తున్నాం తర్వాత ప్రేక్షకులని కలవడం ఆనందంగా వుంది. మార్చి7 శుక్రవారం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీరిలీజ్ చేస్తున్నాం. తొలిప్రేమ డిస్ట్రిబ్యూషన్ చేసినప్పుడు ఐదేళ్ళు సినిమా రైట్స్ మా వద్ద ఉండేవి. మాకు ఎప్పుడు డబ్బులు తక్కువ వున్నా సినిమాని రీరిలీజ్ పెడితే ఆ సినిమా ద్వారా మనీ వచ్చేవి. అవన్నీ మిరాకిల్స్ డేస్. అలాగే ఇప్పుడు కూడా రీరిలీజ్ పెడితే ఆడియన్స్ చాలా ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీ రీరిలీజ్ కి సంబధించి అప్పడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఆల్రెడీ ఓటీటీ లో వుంది. జనం చుసేశారు. అయినప్పటికీ మళ్ళీ థియేటర్స్ కి వస్తున్నారంటే.. మంచి కంటెంట్ మళ్ళీ చూద్దామని వస్తున్నారు. మహేష్ గారి అభిమానులు, వెంకటేష్ గారి అభిమానులు థియేటర్ కి వచ్చి మళ్ళీ బ్రదర్స్ మధ్య వుండే మూమెంట్స్ ని మళ్ళీఎంజాయ్ చేద్దామని ఇన్ని థియేటర్స్ ఫుల్ చేశారంటే చాలా హ్యాపీగా వుంది. మంచి సినిమాలు తీస్తే థియేటర్స్ కి జనాలు వస్తారని రీరిలీజ్ లు ప్రూవ్ చేస్తున్నాయి అన్నారు.

## సరికొత్త సైకో థ్రిల్లర్‌గా “ఆర్టిస్ట్” ఆకట్టుకుంటుంది



సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా “ఆర్టిస్ట్”. ఈ సినిమాను ఎస్ జేకే ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్నారు. రతన్ రిషి దర్శకత్వం వహిస్తున్నారు. “ఆర్టిస్ట్” మూవీ ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రతన్ రిషి మాట్లాడుతూ – “ఆర్టిస్ట్” మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. ఇదొక సైకో థ్రిల్లర్ మూవీ. ఇందులో సస్పెన్స్, భయం, కామెడీ, రొమాన్స్ వంటి అన్ని అంశాలుంటాయి. ఒక ఎమోషన్ మీద కథ వెళ్తుంటుంది. సినిమా చివరి 20 నిమిషాలు హై ఉంటుంది. చివరకు ఒక మంచి ఫీల్ తో ప్రేక్షకులు థియేటర్స్ నుంచి బయటకు వెళ్తారు. కథలోని ఎమోషన్ కు తగినట్లే సురేష్ బొబ్బిలి ఒక కొత్త బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చేశారు. ట్రైలర్ లో వయలెన్స్ ఎక్కువగా ఉందని మీకు అనిపించవచ్చు. మూవీలో ఇంత వయలెన్స్ లేదని మా టీమ్ అన్నారు. సైకో థ్రిల్లర్స్ అంటే హత్య జరిగిన తర్వాత కిల్లర్ ఎవరనేది వెతుక్కుంటూ కథ సాగుతుంది. కానీ మా మూవీలో విలన్ ఎవరో చెప్పే మిమ్మల్ని భయపెట్టే ప్రయత్నం చేశాం. కథ మీద అంత నమ్మకంతో సినిమా చేశా. నాకు ప్యాషనేట్ టీమ్ దొరికారు. హీరో హీరోయిన్స్ ప్రొడ్యూసర్ దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ మూవీ కోసం కష్టపడ్డారు. మీరంతా ఈ నెల 21న థియేటర్స్‌లో మా “ఆర్టిస్ట్” మూవీ చూస్తారని కోరుకుంటున్నా అన్నారు.

## బాలీవుడ్ బ్యూటీ డాలీవుడ్‌కి వెళ్ళబోతుందా...?



సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య-బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ -ఆదిపురుష్- చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**